www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 8, ఆగస్టు 2025
పేజీలు: 04



వివరాలు 02లో..

## వంగూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్






# బాబోయ్ ముత్తూట్ ఫైనాన్స్.. గోల్డ్ తాకట్టు పెట్టొద్దు!

- తొమ్మిది తులాల నెక్లెస్ బంగారంను అమ్ముకున్న బ్యాంకు సిబ్బంది
- ఆడిట్ లేకుంటే ఇంకెంత మోసమో
- అచ్చంపేట పట్టణంలో బయటపడ్డ వైనం
- బాధితురాలు సిబ్బందిపై అచ్చంపేట పీఎస్‌లో పిటిషన్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/చారకొండ వెంకటేష్)- ఆగస్టు 7:

వామ్మో ముత్తూట్ ఫైనాన్స్‌లో బంగారం తాకట్టు పెడితే మటు మాయమే అవుతుందని బాధితురాలు యాదమ్మ ఆరోపించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఉన్న ముత్తూట్ ప్రైవేట్ ఫైనాన్స్ లో కస్టమర్ యాదమ్మ 9 తులాల నెక్లెస్ చైన్‌ను గత మూడు నెలల కిందట తాకట్టు పెట్టడం జరిగిందని ఆమె వాపోయారు. ముత్తూట్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్న బ్యాంక్ మేనేజర్ నాగార్జున సిబ్బంది హరీష్ చేతివాటం ద్వారా బ్యాంకు నుంచి నక్లెస్‌ను గుట్టుచప్పుడు కాకుండా బయటకు తీసి లింగాల మండలంలోని ఓ గోల్డ్ స్మిత్ వ్యక్తి దగ్గర కరిగించి అమ్ముకొని సొమ్ము చేసుకున్న సంఘటన పట్టణంలో కలకలం రేపింది. యాదమ్మ బాధితులు వివరాల మేరకు అచ్చంపేట పట్టణానికి చెందిన యాదమ్మ తమ అవసర నిమిత్తం కొరకు అచ్చంపేట బ్రాంచ్ మిగతా 2లో..



# వామ్మో... ఈ రోడ్డు అతుకులు... గతుకులు

## ఉప్పునుంతల-తాడూరు ప్రధాన రహదారి పొడవు గతే ఇది..



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్/చారకొండ వెంకటేష్)-ఆగస్టు 7:

అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండల కేంద్రం నుండి తాడూరు గ్రామానికి వెళ్తున్న ప్రధాన బీటీ రోడ్డు అతుకుల.. గతుకులతో దర్శనమిస్తుంది. తాడూరు, హాజీపూర్ పాటు మరికొన్ని గ్రామాలు మండల కేంద్రానికి రావడానికి ఇదే ప్రధాన రహదారి. రోజుకు వాహనాలతో ప్రజలు తమ అవసరాల నిమిత్తం కొరకు మండల కేంద్రానికి రావడానికి ఇటువైపు నుండి మొగ్గు చూపిస్తున్నారు. ఈ దారి నుండి వెళ్లకుంటే అచ్చంపేట పట్టణానికి వెళ్లి ఉప్పునుంతలకు రావాల్సి ఉంది. తాడూరు గ్రామం నుండి ఉప్పునుంతల మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల మిగతా 2లో..



# వామ్మో ముత్తూట్ ఫైనాన్స్‌లో

## బంగారు తాకట్టు పెట్టొద్దు!

(మొదటిపేజీ తరువాయి..)

ప్రైవేట్ ముత్తూట్ ఫైనాన్స్లో తొమ్మిది తులాల బంగారం కుదబెట్టి రూ.7లక్షలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. బాధితురాలు మంగళవారం సాయంత్రం గోల్డ్ లోన్ తీసుకున్న బంగారాన్ని రిలీజ్ చేసుకోవడానికి వస్తే బ్యాంకు సిబ్బంది ఒక వారం నుండి ఈరోజు రేపు రమ్మని బ్యాంక్ సిబ్బంది పురమాయించడం జరిగిందని ఆమె ఆరోపించారు. మంగళవారం రోజు బ్యాంక్ సిబ్బంది ఆడిట్ కొరకు రాగా బ్యాంకులో కుదబట్టిన 9 తులాల బంగారం ఎక్కడ ఉన్నదని.. సిబ్బంది హరీష్ బ్యాంక్ మేనేజర్ నాగార్జున.. ఆడిట్ సిబ్బంది ఘాటుగా అడగగా అసలు విషయం బయటకి రావడం ద్వారా బాధితురాలు గోల్డ్ లోన్ నిమిత్తం పెట్టిన తమ నక్లెస్ ని కరిగించి అమ్ముకోవడం జరిగిందని వారు తెలిపారు. బ్యాంకు సిబ్బంది మీ బంగారం ఎలా ఉందో అలా చేసిస్తామని చెప్పడం జరిగింది. ఈ నక్లెస్ తమది కాదని భీష్మించుకుని కూర్చొని తమ నక్లెస్ అదే కావాలని సిబ్బందితో ఘర్షణకు దిగారు. ఇదిలా ఉండగా బ్యాంకు మేనేజర్ నాగార్జున సిబ్బంది బైరసలకు దిగివచ్చి బ్యాంకు పరువు పోతుంది మీకు ఎంత కావాలంటే అంత ఇవ్వడంతో పాటు గోల్డ్ లోన్ పూర్తిగా మాఫీ చేస్తామని మాట ఇవ్వడం ద్వారా బాధితులు వెనుతిరిగినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

**పోలీస్ స్టేషన్లో బాధితురాలు యాదమ్మ పిటిషన్..**

ముత్తూట్ ఫైనాన్స్లో తొమ్మిది తులాల బంగారం తాకట్టు పెట్టగా సిబ్బంది అమ్ముకొని తమను మోసం చేశారని బాధితురాలు యాదమ్మ పోలీస్ స్టేషన్లో చేసిందని అచ్చంపేట ఎస్సై విజయ భాస్కర్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఎస్సై తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్లో గోల్డ్ తాకట్టు పెట్టడానికి పలువురు భయాందోళనలకు గురవుతున్నారు. తాకట్టు పెట్టినవారు నా గోల్డ్ ఎక్కడ పోతుందో అంటూ అచ్చంపేట పట్టణంలో ఆ నోట ఈ నోట చర్చనీయంగా మారుతుంది. చివరికి ఏం పేరు వస్తుందో వేచి చూడవలసిందే.



# వామ్మో ఈ రోడ్డు అతుకులు.. గతుకులు

(మొదటిపేజీ తరువాయి..)

మేర ఉండగా అచ్చంపేట నుండి వస్తే 16 కిలోమీటర్ల దూరం అవుతుందని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. ప్రధాన బీటీ రోడ్డు ఎక్కడ చూసినా అతుకుల గతుకులతో పాటు బురద నీటితో దర్శనమిస్తుందని ద్విచక్ర వాహనదారులు ఆరోపిస్తున్నారు. వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టలని అయా గ్రామల ప్రజలు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.







# వంగూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- విధి నిర్వహణలో వైద్యులు సమయపాలన పాటించాలి
- ప్రసవాలు పీహెచ్సీలోనే చేయించేందుకు చర్యలు
- జ్వరం లక్షణాలపై రక్తపరీక్షలు తప్పనిసరి
- డెంగ్యూ, మలేరియా కేసులు టి-హబ్‌కు పంపించాలని సూచన
- వైద్యులందరూ రోగులకు అందుబాటులో ఉండాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్/చారగొండ వెంకటేష్)-ఆగస్టు 7:**

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రాలలోని విధుల నిర్వహణ, వైద్య సిబ్బంది హాజరు, సేవల నాణ్యత వంటి అంశాలను సమీక్షించారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ విధుల్లో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే, వైద్యులు నిర్లక్ష్యంగా కాకుండా సమయపాలన పాటించి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆసుపత్రిలో ఔషధ నిల్వలను ఈడిడి రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రసవాలపై ఆరా తీశారు. గర్భిణీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారం, వ్యాయామం, వైద్య పరీక్షలపై సిబ్బంది అవగాహన కల్పించాలని చెప్పారు. గర్భిణుల ఎ.ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించాలి. సాధ్యమైన మేరకు సాధారణ ప్రసవాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఇది గ్రామీణ మహిళలకు భద్రతతో కూడిన ఆరోగ్య సంరక్షణను అందించడంలో మేలైన మార్గమని జిల్లా కలెక్టర్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలతో వచ్చే రోగులందరికీ రక్తపరీక్షలు నిర్వహించాలి. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు అవసరమైన పరీక్షలపైనా కలెక్టర్ దృష్టి సారించారు. పాజిటివ్ రిపోర్టులు వచ్చినపుడు వాటిని నిర్ధారించేందుకు ఎలిజా పరీక్షల కోసం టి హబ్‌కు రక్త నమూనాలు పంపించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ప్రతి రోగికి సరైన చికిత్స అందించడానికి, అనుమానాస్పద కేసులను వెంటనే పై స్థాయి పరిశోధనలకు పంపడం అవసరమని జిల్లా కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు చికిత్స అందించేందుకు సంబంధిత ఔషధాలు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా పాము కాటు, కుక్క కాటు వంటి ప్రమాదాలకు సంబంధించి వ్యాక్సిన్లు క్రమంగా నిల్వలో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలపై కూడా కలెక్టర్ సమీక్ష చేశారు. శుభ్రత, డ్రగ్ స్టోర్ నిర్వహణ, ఫైలింగ్ సిస్టమ్, రోగుల కోసం ఉండే ఏరియా వంటి విషయాలను పరిశీలించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎటువంటి అడ్డంకులు లేకుండా సేవలు అందించేలా తమ విధుల్లో నిబద్ధత చూపించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెరగాలంటే ప్రతి ఆరోగ్య కేంద్రం బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారి పైన అయినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వేణుగోపాల స్వామి ఆలయ భూములు పరిరక్షించాలి

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 07:**

పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిని పరిరక్షించాలని ఆలయ అర్చకులు అలహరి శ్యాంసుందరాచార్యులు కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో శ్యాం సుందరాచార్యులు మాట్లాడారు. 130 సర్వే నెంబర్‌లో గల వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన భూములు పలువురు ఆక్రమించి దానిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. 50 ఇండ్ల వరకు అక్రమంగా నిర్మించుకున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆక్రమణలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేవాలయ భూమిలో పురపాలక అధికారులు సంత నిర్వహిస్తున్నారని, డీసీఎంలు నిలుపుతున్నారని, పట్టణ ప్రకృతి వనాలు నిర్మించారని, వీటిని నిర్వహిస్తున్న వారు ఎలాంటి రుసుము దేవాదాయ శాఖకు చెల్లించడం లేదన్నారు. తాను వంశపారంపర్యంగా వేణుగోపాలస్వామి దేవాలయ అర్చకుడిగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా పని చేస్తున్నానని గుర్తు చేశారు. ధూప దీప నైవేద్యాలు సొంత ఖర్చులతో చేపడుతున్నానని తెలిపారు. గతంలో తాను దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యమన్నారు. అన్యాక్రాంతమవుతున్న దేవాలయ భూమిలో వేణుగోపాల స్వామి ఆలయం నిర్మించాలని, కళ్యాణ మండపాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మించాలని కోరారు. దాంతోపాటు పట్టణంలోని శివాలయంకు సంబంధించిన 30ఎకరాల భూమిని కాపాడాలని కోరారు. దేవాలయ భూముల ఆక్రమణలపై మంత్రి కొండా సురేఖను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు గోవర్ధనం రాము, స్థానికులు పాల్గొన్నారు.











# లయన్స్ క్లబ్ పెద్దవంగర ఆధ్వర్యంలో..
# పలు విభిన్న కార్యక్రమాలు

**పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 07:**

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో గురువారం మూడు ముఖ్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వీటిలో చేనేత దినోత్సవ వేడుకలు, రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి నివాళులు, హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్ జయంతి వేడుకలు విశేషంగా నిలిచాయి.

**చేనేత దినోత్సవ వేడుకలు..**

వడ్డె కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో, చేనేతపై ఆధారపడిన కుటుంబాలను సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున చారి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటామని, 2015లో ప్రధాని నరేంద్ర మోడీ దీనికి ప్రారంభం పెట్టినట్లు గుర్తుచేశారు. ఒక చీర నేయడానికి నెలల తరబడి ఓ కుటుంబం శ్రమించాల్సి వస్తుందని వివరించారు. ప్రభుత్వం వీరి కష్టాన్ని గుర్తించి తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

**ఠాగూర్ వర్ధంతి..**

తర్వాతగా, రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి లయన్స్ క్లబ్ సభ్యులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మల్లికార్జున చారి మాట్లాడుతూ, ఠాగూర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, నోబెల్ గ్రహీతగా భారత గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన మహానుభావుడు అని ప్రశంసించారు. గీతాంజలి రచనకు ఆయనకు 1913లో నోబెల్ బహుమతి లభించిందని వివరించారు.

**ఎం.ఎస్. స్వామినాథన్ జయంతి..**

మూడవ కార్యక్రమంగా, హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్ జయంతి పురస్కరించుకుని ప్రత్యేక స్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, భారతదేశంలో వరి దిగుబడి పెంపుతో దేశ ఆకలి తీర్చడంలో ఆయన పాత్ర అమోఘమన్నారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ ఏది నూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, సభ్యులు ముత్తినేని శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, గట్ల లక్ష్మీనారాయణ, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.





# పెద్దవంగరలో ఎపిడెమిక్ నియంత్రణ కేంద్రం ఏర్పాటు

**పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 07:**

ఋతుపవనాలు సాధారణం కంటే ఈ ఏడాది ముందుగా వస్తున్న నేపథ్యంలో, ముందస్తు ప్రణాళికల్లో భాగంగా జూన్ 5, 2025న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలీన శాఖల సమన్వయ సమావేశం (కన్వర్జెన్స్ మీటింగ్) నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో వర్షాకాలంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై సమీక్షించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. దాంతో పాటు, పెద్దవంగర మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అంటువ్యాధుల నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రానికి ఇన్‌చార్జ్‌గా ఎంపీపీ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీ జి. సురేందర్‌ను నియమించారు. ఆయన మొబైల్ నంబర్: 99597 20850. ఈ సమాచారాన్ని గ్రామాల్లోని ఆశ కార్యకర్తలు, సహాయక నర్సులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఇతర శాఖల అధికారులకు తెలియజేయడం జరిగింది. వర్షాకాలంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలను నివారించేందుకు గ్రామ పంచాయతీల పరిధిలోని తాత్కాలిక కాలువల్లో గడ్డి, మట్టిని తొలగించి పూడికతీత కార్యక్రమాలు చేపట్టారు. పైప్‌లైన్ లీకేజీల కారణంగా నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వలను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై అవగాహన కల్పించేందుకు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లతో కలిసి ప్రతి వారం శుక్రవారం నాడు 'శుభ్రత దినం' నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ ఎక్కడైనా డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు బయటపడినట్లయితే, వెంటనే నియంత్రణ కేంద్రాన్ని సంప్రదించి (9959720850 నంబరుకు ఫోన్ చేయవచ్చు) జిల్లా ఆరోగ్య శాఖ టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలనేది అధికారుల విజ్ఞప్తి. సంబంధిత వైద్య సేవలను వెంటనే అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. మండలంలోని ప్రజలందరూ ఈ ఆరోగ్య కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

- **వెంకటాపురంలో ఉచిత ఆరోగ్య శిబిరం**
- **120 మందికి వైద్యం, మందుల పంపిణీ**

**తొర్రూర్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 07:**

గ్రామస్తుల ఆరోగ్యభద్రత దృష్ట్యా నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుప్రియ సూచించారు. గురువారం జనవికాస ఆధ్వర్యంలో, లక్ష్మి నరసింహ హాస్పిటల్ సహకారంతో మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 120మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు సుప్రియ మాట్లాడుతూ.. ప్రస్తుతం విస్తరిస్తున్న సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాధ్యమైనంత వరకు శుభ్రత పాటించాలని సూచించారు. బాలవికాస ఆర్డినేటర్ ఎం రామ మాట్లాడుతూ.. "సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు అధిక జాగ్రత్త వహించాలి. వైద్యుల సూచనల ప్రకారం ఆరోగ్య నియమాలు పాటించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జై శైలజ, శోభ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.







# పెద్దవంగరలో వీధికుక్కల దాడి

- **ఒకరికి తీవ్ర గాయాలు**

**పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 07:**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో వీధికుక్కల ఉన్మాదం మరోసారి బయటపడింది. గురువారం ఉదయం చోటు చేసుకున్న ఘటనలో ఓ కూలీ పనిచేస్తున్న వ్యక్తిపై వీధికుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికుల తెలిపిన వివరాల మేరకు... మండల కేంద్రానికి చెందిన ఉడుత సోంమల్లు (వయసు 55), రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. గురువారం ఉదయం సాధారణంగా కూలీ పనుల కోసం బయలుదేరిన సమయంలో, గ్రామంలోని ఓ వీధిలో మకాం వేసి ఉన్న కొన్ని వీధికుక్కలు అప్రత్యక్షంగా అతనిపై దాడి చేశాయి. వీధికుక్కలు అతని మెడ భాగాన్ని కరిచి తీవ్రగాయాల్ని కలిగించాయని స్థానికులు తెలిపారు. శబ్దాలు విన్న జనాలు తక్షణమే స్పందించి కుక్కలను తరిమికొట్టి సోంమల్లును ఆ ప్రమాదం నుంచి బయటకు తీశారు. అనంతరం అతడిని తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సకు లోనయ్యేలా చేశారు. ప్రస్తుతానికి అతని ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. "ఇంతకు ముందూ వీధికుక్కల దాడులు జరిగాయి చిన్నారులు, వృద్ధులు కూడా కుక్కల బెదిరింపుతో ఇంట్లోకి పరిమితమవుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదు," అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధికుక్కల నియంత్రణకు సంబంధిత అధికార యంత్రాంగం తక్షణం చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది.

# 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం వాయిదా

- **అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ వెల్లడి**

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్/చారకొండ వెంకటేష్)-ఆగస్టు 7:**

రేపు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం కార్యక్రమం వాయిదా వేయనున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీన రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని వాయిదా వేస్తూ 12వ. తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అచ్చంపేట పట్టణంలోని కన్నుల పండుగగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని భారీ ర్యాలీ కొనసాగిస్తూ అనంతరం కల్చరల్, యాక్టివిటీస్ ప్రోగ్రామ్లతో పాటు వచ్చిన అతిథులతో మాట, ఆట, పాటలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న ప్రజలు, ఆదివాసి సోదరి, సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరు అయ్యి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్సీ నాయకులు కూచిపూడి దామోదర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐటిడిఏ పిఓ రోహిత్ గోపిడి పాల్గొన్నారని ఆయన తెలిపారు.